## బాధితా కుటుంబాలకు అండగా ప్రభుత్వం ; యువనేత జయమనోజ్‌రెడ్డి

– బాధితా కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన యువనేత



**ఆదోనిటౌన్, మార్చి05, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని వెంకన్నపేటకు చెందిన మైలా సత్యనారాయణ అనారోగ్యంతో కోలుకోలేక చనిపోయారు. ఆయనకు రూ.3లక్షలు , అలాగే నిజాముద్దీన్ కాలనీకి చెందిన బండిఔస్‌కు సీఎంఆర్ఎఫ్ కింద రూ.లక్ష చెక్కులను మంగళవారం ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత జయ మనోజ్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో ఇప్పటివరకు ఆదోని నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.4 కోట్లు మేర చెక్కులను మంజూరు చేయించి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చొరవతో లబ్ధిదారులకు అందించామన్నారు. ప్రజలకు అండగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉంటుందన్నారు.

## జయహో బీసీ కార్యక్రమానికి తరలివెళ్లిన బీసీ సామాజికవర్గ నాయకులు



**నంద్యాల టెక్కె, 05 మార్చి, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గానికి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు తరలి వెళ్లినట్లు నందమూరినగర్ తెదేపా ఇంచార్జి, బుడగ జంగాల నాయకుడు తాటికొండ బుగ్గరాముడు తెలిపారు. నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్ ఆదేశాల మేరకు జయహో బీసీ కార్యక్రమానికి వెళ్లినట్లు తెలిపారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పించి అనేక పదవులు కల్పించారన్నారు. నేడు బీసీలకు రాజకీయంగా గుర్తింపు లభించిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ ద్వారా మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో బీసీలంతా టీడీపీకి మద్దతు తెలుపుతున్నారని తెదేపా గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. జయహో బీసీ కార్యక్రమానికి తాటికొండ బుగ్గరాముడుతో పాటు బీసీ నాయకులు బోయ రామకృష్ణ, ఉప్పరి సురేష్‌కుమార్, మరాటి సూరి, శివకాంత్ తదితరులు తరలి వెళ్లారు.

## ఆదోని డిపో నుంచి శ్రీశైలంకు స్పెషల్ బస్సుల ఏర్పాటు

– ప్రతిరోజూ 60 బస్సు సర్వీసులు శ్రీశైలంకు..

**ఆదోనిలీగల్, మార్చి05, ప్రభాతవార్త;** ఆదోని డిపో నుంచి శ్రీశైలంకు శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్పెషల్ బస్సులను నడుపుతున్నట్లు ఆదోని డిపో మేనేజర్ మహ్మద్ రఫిక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వెంకటాపురం, శ్రీశైలం భక్తులకు రద్దీకి అనుగుణంగా తగినన్ని బస్సులను నడుపుతున్నామన్నారు. స్పెషల్ సర్వీసులు ఈనెల 6వ తేదీ నుంచి శివరాత్రి ఉత్సవాలు ముగింపు వరకు ఆదోని నుంచి శ్రీశైలంకు ప్రతిరోజూ 60 సర్వీసులను నడుపుతున్నట్లు చెప్పారు. అలాగే 8వ తేదీన రుద్రాభిషేకం, పాగాలంకరణ రోజున 79 బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు చెప్పారు. కావునా ప్రతి భక్తుడు ఈ బస్సు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. భక్తులు బృందంగా 60 మంది ఆర్టీసీ డిపో వద్దకు వస్తే వారికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు 9959225797, 9676654543 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## ఉపాధిహామీ పథకం ఉద్యోగులకు పీఆర్‌సీ పెంపును వెంటనే అమలు చేయాలి



**నంద్యాల, 05 మార్చి, ప్రభాతవార్త:** మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 23శాతం పీఆర్‌సీ పెంపు అమలుతో పాటు అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధిహామీ ఉద్యోగులు మంగళవారం డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేసిన ప్రతిసారి ఉపాధిహామీ సిబ్బందికి పీఆర్‌సీని అమలు చేసేవారని కాని గత ఐదు సంవత్సరాలుగా ఉపాధిహామీ ఉద్యోగులకు ఎలాంటి జీతాల పెంపుదల చేపట్టలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పీఆర్‌సీని 23శాతం పెంచి పెరిగిన జీతాన్ని బేసిక్ పేలో కలపాలని కోరారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ అమలు చేసి ఆదుకోవాలని, గత 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓలు ఎం.మనోహర్, ఎన్.నాగజ్యోతి, గౌరీబాయి, శ్రీకళతో పాటు ఇతర విభాగాల సిబ్బంది ఎస్‌వీ.ఉమామహేష్, వరదరాజులు, బి.జయంత్, బి.అలివేలు మంగమ్మ, స్వరూపరాణి, జె.పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డే నిర్ణయం సంతోషదాయకం

**తుగ్గలి, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవం (రెవెన్యూ డే) జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం సంతోషదాయకమని ఆంధ్రప్రదేశ్ వీఆర్‌ఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాతన వీఆర్‌ఓ నాగేంద్ర అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక జీఓను ఎంఎస్ నంబర్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీంతో రెవెన్యూ డే నిర్ణయం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ఏపి రాష్ట్ర వీఆర్‌ఓల సంఘం తరుపున హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ డే సందర్భంగా మండలాలు, జిల్లా స్థాయిలో సభలు, సమావేశాలు నిర్వహించి తమ సర్వీసులలో ఉత్తమ సేవలు అందించిన వారికి సత్కారాలు సన్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## హొళగుంద మండలంలో మేము సిద్ధం..మా బూత్ సిద్దం..!



**హొళగుంద, మార్చి 5, ప్రభాతవార్త :** హొళగుంద మండలంలో మేము సిద ్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ షఫీవుల్లా, జెసిఎస్ కన్వీనర్ మల్లికార్జున ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలూరు వైకాపా ఇంచార్జ విరుపాక్షి సోదరుడు శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని గజ్జహళ్లి, వందవాగిలి, లింగంపల్లి, చిన్నహాౖటె గ్రామాల్లో పర్యటించి బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రతి ఇంటికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను వివరించాలన్నారు. అలాగే సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో పాటు బూత్ కమిటీ సభ్యులు కూడా ప్రతి ఇంటికి వెళ్లి వివరించి మళ్లీ జగన్‌ను సిఎంను చేసుకోవాలని, ఆలూరు వైకాపా ఇంచార్జ విరుపాక్షిని ఎమ్మెల్యేగా గెలిపించే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సుపరిపాలన రావాలంటే వైఎస్ షర్మిలమ్మతోనే సాధ్యం..!

:- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ



**ఆలూరు, మార్చి 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సుపరిపాలన రావాలంటే వైఎస్ షర్మిలమ్మతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లు పూర్తవుతున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద, మధ్య తరగతి ప్రజలకు చేసింది శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బటన్ నొక్కుతున్నామని చెప్పి పేద ప్రజల గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ అభయం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి రూ.5వేలు ఇవ్వనున్నాం ఏడాదికి రూ.60వేలు నేరుగా రైతుకు అందించనున్నాం, ఇంటికి సౌభాగ్యం ఇల్లాలు ఆ ఇల్లాలు పేరు మీద ప్రతి నెల 1వ తేదీన చెక్కు అందిస్తామని వైఎస్సార్ సంక్షేమ పాలన మీ ఇంటికి తీసుకొస్తామని రాష్ట్రంలో వైఎస్సార్ పాలన మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిలతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, సీనియర్ నాయకులు కరెంటు గోవిందు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఖాజీపురం రాంబాబు, స్వామిదాసు, యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, వీరాంజినేయులు, ప్రధాన కార్యదర్శి నగరడోన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



**హొళగుంద, మార్చి 5, ప్రభాతవార్త :** కస్తూరిబా బాలిక విద్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో దాత మాదాసి–మాదారి కురువ సంఘం మండల అధ్యక్షులు కె పంపాపతి పదవ తరగతి విద్యార్థులకు 400పరీక్ష ప్యాడ్‌లను అందచేశారు. ఈ పరీక్ష ప్యాడ్‌లను ముఖ్యఅతిథులు జిల్లా వైస్ చైర్మన్ బావ కె శేషప్ప కూతురు దివ్య భారతి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదాసి–మాదారి కురువ సంఘం తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు నాగరాజులు మాట్లాడుతూ విద్యార్థులకు వారి భవిష్యత్తులో ఇది మొదటి మెట్టు అని ఈ మొదటి మెట్టులో ఏ విధంగా అయితే మంచి ఉత్తీర్ణత సాధిస్తారో భవిష్యత్తులో కూడా మంచి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, గ్రామానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అలాగే పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండ ప్రశాంతంగా వచ్చిన సమాధానాలు వచ్చినట్లు ముందుగా రాయాలని తెలియజేశారు. అసలే ఎండలు ఎక్కువగా ఉన్నాయని కావున ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కురువ గాదిలింగ, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మే లేదా జూన్ మాసంలో సప్లిమెంటరీ పరీక్షలు

**ఆదోని రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :** డిగ్రీ సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు 2014వరకు ఎవరైనా ఉంటే వారి కోసం విశ్వవిద్యాలయం వారు ప్రత్యేక సప్లిమెంటరీ పరీక్షలను మే లేదా జూన్ మాసాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం(ఆర్‌యు) 2014 మరియు అంతకు ముందు ఉన్న డిగ్రీ ఫెయిల్ అయిన బిఏ, బికాం, బిఎస్‌సి, బిబిఏ విద్యార్థులకు తిరిగి పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పిస్తూ ఆర్‌యు వారు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. కావున 2014 ముందు ఎవరైనా ఫెయిల్ అయిన విద్యార్థులుంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయం నందు సంప్రదించాలన్నారు.

## ప్రతిఒక్కరు భక్తి మార్గం అవరచుకోవాలి

– ఎస్ఐ రమేష్‌బాబు



**మద్దికెర, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు భక్తి మార్గం అలవరచుకోవాలని మద్దికెర ఎస్ఐ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మద్దికెరలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే దేవుడు కొలిచే వారికి కొంగుబంగారం ఆరోగ్య ప్రధాత సంతాన వరదుడైన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామిని ఎస్ఐ రమేష్‌బాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ పూజారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. రాబోయే రోజుల్లో నిర్మించే శిలా ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయప్రసాద్ యాదవ్ తదితరులున్నారు.

## ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



**తుగ్గలి, మార్చి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలో జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్దిదారులకు ఆ గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి ఆ గ్రామసచివాలయ అధికారులతో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల సిఎం జగన్ సార్థకం చేశారన్నారు. రామకొండ గ్రామ పంచాయతీలో సుమారు 40మంది లబ్దిదారులకు జగనన్న కాలనీలో రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దీంతో అక్క చెల్లెమ్మలకు సిఎం జగనన్న ఆస్తి మీద పూర్తి హక్కులు కల్పించారని కొనియాడారు. దీంతో జగనన్న చేసిన మేలును ఎప్పటికీ మరువరాదన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సిఎం చేసుకుంటే మరింత లబ్ది పొందవచ్చని కొరారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు, చాణిక్య, వీఆర్‌ఏ చంద్రతో పాటు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలు తక్షణమే చెల్లించాలి



**ఆదోని రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కారి ్మక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి నారాయణ, అధ్యక్షులు వీరశేఖర్, సహాయ కార్యదర్శి తిక్కన్న, బాలకృష్ణ, రామాంజనేయులు అన్నారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న అధ్యక్షతన సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కరువు మండలాలకు రావాల్సిన 50రోజుల పని దినాలు వెంటనే కల్పించాలని, కరువు సహాయక చర్యల్లో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 14రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని, 200రోజులు పనిదినాలు, రూ.600లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓకి వినతిపత్రం ఇవ్వాలని పిలువగా ఏఓ నిర్లక్ష్యంగా ఉండడం వలన సబ్ కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లి సిబ్బందితో వాగ్వివాదానికి దిగడం జరిగింది. దీంతో సబ్ కలెక్టర్ కార్యాలయ తలుపులకు వినతిపత్రం అతికించారు. అధికారులకు కనీసం వినతిపత్రం తీసుకునే తీరిక కూడా లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస సీనియర్ నాయకులు దస్తగిరి, శ్రీరాములు, సురేంద్ర, మండల అధ్యక్షులు రంగనాథ్, దేవనకొండ మండల కార్యదర్శి భాష, ఆస్పరి మండల కార్యదర్శి రామాంజనేయులు, పెద్దకడుబూరు మండల, తుగ్గలి మండల అధ్యక్షులు రంగరాజు, హనుమంతు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, తిప్పన్న, ఉపాధ్యక్షులు లక్ష్మన్న, సిఐటియు మండల కార్యదర్శి వీరారెడ్డి, కోసిగి మండల సిఐటియు నాయకులు రాముడు, వ్యకాస నాయకులు గోవిందు, రహిమాన్, రామప్ప, రైతుసంఘం నాయకులు హనుమంతురెడ్డి, హనుమంతు, కూలీలు పాల్గొన్నారు.

## శభాష్ వాలంటీర్..!

:- గాంధీ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన చిన్నతుంబళం వాలంటీర్ బ్రహ్మయ్య



**పెద్దకడుబూరు, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రతి నెల 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వాలంటీర్ల ద్వారా వృద్దులకు పెన్షన్ పంపిణీ చేస్తుంది. అయితే మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన పింజరి ఇస్మాయిల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సొంత గ్రామానికి వచ్చి పెన్షన్ తీసుకునే పరిస్థితిలో పింజరి ఇస్మాయిల్ లేనందున గ్రామానికి చెందిన వాలంటీర్ బ్రహ్మయ్య హైదరాబాద్‌కు వెళ్లి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇస్మాయిల్ వేలిముద్రలు తీసుకుని పెన్షన్ అందచేశారు. వాలంటీర్ పనితీరుపై గ్రామంలో శభాష్ వాలంటీర్..అంటూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉదయం 6గంటలకే పెన్షన్లు ఇవ్వడమే కాకుండ గ్రామంలో లేని వారికి, అనారోగ్యంతో ఉన్న వారికి ఎంత దూరమైనా సరే రిస్క్ అనుకోకుండ అక్కడికి వెళ్లి పెన్షన్ అందించడం పట్ల వాలంటీర్ల పనితీరును అభినందిస్తున్నారు. బ్రహ్మయ్యలాగే మిగతా వాలంటీర్లు కూడా గ్రామాలకు రాలేని పరిస్థితిలో ఉన్న పెన్షన్‌దారులకు ప్రతి నెలా పెన్షన్లు అందించాలని పలువురు కోరుతున్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



**పెద్ద కడుబూరు, మార్చి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలో కంబలదిన్నె గ్రామంలో గ్రామ శివారులో బాటమారెమ్మ దేవాలయం దగ్గర కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ మహేష్‌కుమార్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామానికి చెందిన ఇద్ద రు వ్యక్తులు తమ గ్రామంలో దేవర ఉన్నందున కర్ణాటక గిల్క్ సూ గూరు క్యాంపు నుండి 6బాక్సుల కర్ణాటక మద్యంను తీసుకెళ్తుం డగా పోలీసులు దాడులు చేసి మద్యంను స్వాధీనం చేసుకున్నా మన్నారు. మద్యం తీసుకెళ్తున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా, తీసుకెళ్లినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## బ్రహ్మగుండం చైర్మెన్‌గా బొమ్మనపెద్దిరెడ్డి ప్రమాణస్వీకారం



**వెల్దుర్తి, మార్చి5, ప్రభాతవార్త :** జిల్లాలోని శైవక్షేత్రాలలో ఒకటైన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో మంగళవారం ఆలయ ఇఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. గత 4 సంవత్సరాలుగా ఇదే ఆలయ కమిటీ కొనసాగుతుంది. మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ సమక్షంలో ఆలయ నూతన కమిటీ సభ్యులుగా బొమ్మనపెద్దిరెడ్డి, సి.సత్యనారాయణ, వై.వెంకటరమణమ్మ, బి.సుజాత, కె.పుల్లమ్మ, వి.శివమ్మ, ఎమ్.మధు, ఎక్స్ ఆఫిషియో మెంబర్‌గా పూజారి శివతో ప్రమాణం చేయించారు. అనంతరం సభ్యులంతా కలిసి ఆలయ కమిటీ ఛైర్మెన్‌గా బొమ్మనపెద్దిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్‌గా తిరిగి తననే ఎన్నుకున్న వారందరికి బొమ్మనపెద్దిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నూతన ఆలయ కమిటీతో పాటు అతిథులను సైతం శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ క్షేత్రంలో దాదాపుగా రూ.50లక్షలతో అభివృద్ధి పనులు చేయించామన్నారు. శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. మార్చి8న మహాశివరాత్రి సందర్భంగా జాగరణ, స్వామివారి కళ్యాణం, 9న పారాయణం, 10న రథోత్సవం, 11న వసంతోత్సవం అదేరోజు సీనియర్ క్యాటగిరి విభాగంలో ఒంగోలు జాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండో బహుమతి రూ.40వేలు, మూడో బహుమతి రూ.30వేలు, నాలుగో బహుమతి రూ.20వేలు, ఐదోబహుమతి రూ.10వేలు నగదును ఇస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 9492946201, 970367455 అను నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇఓ హనుమంతరావు, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి సుంకన్న, సర్పంచ్ శైలజ, వైకాపా నాయకులు ఆగస్టీన్, వెంకటనాయుడు, వెంకటేశ్వర్లు, రఘురెడ్డి, అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్, యల్లయ్య, అనకల రమేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



**నంద్యాల క్రైం, మార్చి 5, ప్రభాతవార్తః** వేసవి కాలంలో దృష్టిలో వుంచుకొని నంద్యాల ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలిలు తెలిపారు. మంగళవారం బండిఆత్మకూరు మండలం సంతజూటూరు పికప్ ఆనకట్టను పరిశీలించారు. వీరితో పాటు మున్సిపల్ ఇంజనీర్లు ఉన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు సంతజూటూరు ఆనకట్టను పరిశీలించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ అధికారులు కెసిసి 900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. అందులో సంతజూటూరు ప్రాంతంలో కుందూకు నీరు రావడంతో ఆ నీటిని ప్రజల తాగునీటి అవసరాలకు తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో తాగునీటి అవసరాలకు నీటి నిల్వను చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో నంద్యాల ప్రజలకు నీటి సమస్య లేకుండా వచ్చే ఆగష్టు వరకు నీటి సమస్య తలెత్తదని తెలిపారు. నంద్యాల ప్రజలు తాగునీటిపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## వైయస్‌నగర్ కస్తూరి పాఠశాలలో బేటి బచావో..బేటి పడావో



**నంద్యాల విద్య, మార్చి 5, ప్రభాతవార్తః** వైయస్ఆర్ కస్తూరిబా, గవర్నమెంటు డిగ్రీ కళాశాల యందు ఐసిడిఎస్ చంద్రకళ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కస్తూరిబా హెచ్‌ఎంతో కలిసి బేటి బచావో...బేటి పడావో కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర ్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని చదువే అస్తి అని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లల మీద ఏదైనా తేడా జరిగితే ట్రోల్ ఫ్రీ నం.1098181112100కాల్‌కు చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే గర్ల్ గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ గురించి ఆమె వివరించారు. ఏదైనా అఘాయిత్యం జరిగితే స్పీకౌట్ అవ్వాలని తెలిపారు. ముందుగా బేటి బచావో..బేటి పడావోకు సంబంధించి ప్లేజ్ చేయడం జరిగింది. పిల్లలతో స్పీచ్ ఇప్పించి అందులో మంచిగా చెప్పేవారికి బహుమతులు అందించడం జరిగింది. విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, అనురాధ, నజిరా, కె సుజాతమ్మ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి దేవాలయ హుండి లెక్కింపు



**నందవరం, మార్చి 5, ప్రభాతవార్తః** మహాశివరాత్రి సందర్భంగా శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఈఓ దినేష్ అధ్వర్యంలో హుండి ఆదాయ లెక్కింపు చేపట్టారు. ముందుగా మహాశివరాత్రి ఉత్సవాలకు టెంకాయల వేలం పాటను నిర్వహించి సుమారు రూ.1,26,500లకు వేలమందినట్లు దేవాలయ అధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు వెంకటేష్, ధర్మకర్త పెద్ద నరసింహులు, మాజీ ధర్మకర్త నరసింహారెడ్డి, చిన్న నరసింహులు, సర్పంచ్ పరమేష్, హనుమంతు, శివస్వాములు, గ్రామ భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ...



**గడివేముల, మార్చి05, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని చిందుకూరు, పెసరవాయి గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తనిఖీలు చేశారు. అక్కడి గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఎన్నికల్లో గొడవలు, అల్లర్లు జరిగిన పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి భవిష్యత్‌లో జరిగే పోలింగ్‌లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు గ్రామ ప్రజలందరూ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని తెలియజేశారు. ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఎన్నికల్లో అలజడులు సృష్టించినా, ప్రోత్సహించినా పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యక్తిగత తగాదాలకు పోకుండా, ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో సెంట్రల్ బలగాలు కూడా వస్తాయని, వారితో ఫ్లాగ్ మార్చ్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల దృష్ట్యా అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు నంద్యాల డీయస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ వెంకటేశ్వర్లు, గడివేముల ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూసుఫ్ మృతికి సంతాపం తెలిపిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, మార్చి 5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండ పేటకు చెందిన సునార్ అల్లబకాష్ కుమారుడు యూసుఫ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సునార్ అల్లబకాష్ నివాసానికి చేరుకుని యూసుఫ్ భౌతికకాయానికి పూల మాలలువేసి నివాళులర్పించా రు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. బీసీ రాజారెడ్డి వెంట పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిప్‌టాప్ కలాం, అహమ్మద్ ఉసేన్, కార్పెంటర్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

